రామయ్యను దర్శించుకున్న ఖమ్మం జిల్లా సెషన్స్ జడ్జి రాజగోపాల్

రామయ్య సన్నిధిలో ఖమ్మం జిల్లా సెషన్స్ జడ్జి

బూర్గంపహాడ్, ఆగస్టు 9: భద్రాచలం సీతారామచంద్ర స్వామిని ఖమ్మం జిల్లా సెషన్స్ జడ్జి జీ రాజగోపాల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారు అమ్మవారిని, అభయాంజనేయస్వామిని దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామయ్య తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

బూర్గంపహాడ్, ఆగస్టు 9: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పూలు, పండ్ల మొక్కలు పెంచాలి

మొక్కలు నాటుతున్న డీపీవో చంద్రమౌళి

ఆళ్లపల్లి, ఆగస్టు 9: ప్రధాన రహదారులు, వీధుల్లో ఇరువైపుల పూల, పండ్ల మొక్కలు నాటి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని డీపీవో చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆళ్లపల్లి, మర్కోడు, నడిమిగూడెం పంచాయతీలను సందర్శించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆళ్లపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. నడిమిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు మధ్యలో ఉన్న స్తంబాన్ని మార్చేలా చూడాలని ఎంపీవోను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రమణ, ఎంపీడీవో శ్రీను, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శులు నాగరాజు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటండి.. అడవులను పెంచండి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9: భూతాపాన్ని తగ్గించాలంటే మొక్కలను నాటి అడవులను పెంచాలని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను స్వచ్ఛందంగా నాటి వాటిని రక్షించాల్సి బాధ్యత మనపై ఉందని అశ్వారావుపేట, దమ్మపేట అటవీశాఖ అధికారులు ఎం మురళీ, కరుణాకర్‌చారి పిలుపునిచ్చారు. శుక్రవారం విద్యార్థులతో కలసి రెండు మండలాల అధికారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో వైద్య శిబిరం

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9: స్థానిక మైనార్టీ గురుకుల కళాశాలలో శుక్రవారం అశ్వారావుపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రాందాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో వైద్య సిబ్బంది దుర్గమ్మ, ప్రసాద్, సుజాత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వం

అశ్వాపురం, ఆగస్టు 9: కమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారామప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకుండానే ప్రభుత్వం ప్రారంభోత్సవం పేరుతో జిల్లా రైతాంగాన్ని మోసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య విమర్శించారు. శుక్రవారం కమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారామప్రాజెక్టు పనులను బీజీ కొత్తూరు వద్ద నిర్మించిన పంపుహౌస్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బ్యారేజీ పనులను అర్థాంతరంగా నిలిపివేసి బ్యాక్‌వాటర్ నిలువ సామర్థ్యం లేకుండానే సీతమ్మసాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక పక్షాన పోరాడేది ఐఎఫ్‌టీయూ

ఇల్లెందు రూరల్, ఆగస్టు 9: కార్మికుల పక్షాన నిలబడి పోరాడేది ఐఎఫ్‌టీయూ మాత్రమేనని ఐఎఫ్‌టీయూ నాయకులు షేక్ యాకూబ్‌షావలి అన్నారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న 20 మంది కాంట్రాక్టు కార్మికులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎఫ్‌టీయూ కార్మిక హక్కుల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మున్సిపల్, వివిధ రంగాల కార్మికులు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, వైద్యశాలలో పనిచేస్తున్న సిబ్బంది పార్టీలో చేరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ, ఆగస్టు 9 : సీతారాంపట్నం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ లక్ష్మణ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నవభారత్, శేఖరం బంజారా, మంచికంటినగర్, పాలకోయతండా ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ANUBOSE INSTITUTE OF TECHNOLOGY
(Approved by AICTE, New Delhi & Govt. of Telangana, Affiliated to SBTET. HYD)
KSP Road, Palvoncha, Bhadradri Kothagudem – Dist -507115

SPOT ADMISSION NOTIFICATION FOR DIPLOMA 2024-25

Applications are invited from eligible candidates who have passed SSC or its equivalent, qualified or not qualified in TGPOLYCET - 2024 into first year of 3 years Diploma courses in engineering for the left over/ cancelled seats after Final phase admissions. **Courses: EEE/ CSE.** Last date to apply to the Principal: 11-08-2024, Spot Admissions Date: 12-08-2024 at 10.00 A.M, **Venue:** Anubose Institute of Technology, KSP Road, Palvoncha. The Candidates should bring all the original certificates with prescribed fee along with 3 sets of photocopies of certificates & 5 Pass port size photos. For more details contact the Principal @ 9246907407.

Sd/- **PRINCIPAL**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇల్లెందు రూరల్: జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోరం

మణుగూరు టౌన్: కొమ్ము వేషధారణలో ఎమ్మెల్యే పాయం

పాల్వంచ రూరల్ : ఎమ్మెల్యే కూనంనేని..

లక్ష్మీదేవిపల్లిలో..

ఆదివాసీలు ఐక్యంగా ఉండాలి..

గుండాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

అశ్వారావుపేట రూరల్: వాగొడ్డుగూడెం నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలు

జూలూరుపాడులో...

చంద్రుగొండలో...

అశ్వారావుపేట రూరల్: ఆసుపాకలో...

ఆళ్లపల్లి: మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ మంజుభార్గవి

కరకగూడెం: వీరాపురం క్రాస్ రోడ్డు వద్ద..

ఆదివాసీలు ఐక్యంగా ఉండాలని, ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆదివాసీ ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆదివాసీలు కొమ్రం భీం చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించి, ర్యాలీ నిర్వహించారు. మా ఊర్లో మా రాజ్యం అనే కొమ్రం భీం నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆదివాసీలు అందరూ ఐకమత్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. ఆదివాసీలు పురాతన కాలం నుండి అడవినే నమ్ముకుని జీవిస్తున్నారని వారి జీవనవిధానం మెరుగుపడేందుకు ప్రభుత్వాలు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని గుర్తుచేశారు. కార్యక్రమాల్లో ఆదివాసీలు ఉద్యోగులు, జేఏసీ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, ఆదివాసీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ పాల్వంచ, ఆగస్టు 9 : మహిళలను ఆర్థికంగా అభివృద్ధిపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని పలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్‌నగర్ కాలనీలో సుమారు రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. మొక్కలు నాటారు. పాల్వంచ మండలంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఐడీవోసీ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య, భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీకి రూ.6 లక్షల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం చేయడంతోపాటు వారికి రుణ సదుపాయాలు అందించి వివిధ ఆదాయాభివృద్ధి కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో విద్యాచందన, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడాశాఖ అధికారి పరంధామరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాజాపురంలో వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, అగస్టు 9: మండలంలోని రాజాపురంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి ప్రియాంక రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఇంటింటికెళ్లి నీరు నిల్వ లేకుండా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు రుణాల పంపిణీ

టేకులపల్లి, ఆగస్టు 9: మండలంలోని బేతంపూడి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం రైతులకు రుణాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, డీసీసీబీ మేనేజర్ విజయ, మోనటరింగ్ అధికారి కుమారి, సీఈవో ప్రేమచారి, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వాగ్దానాలను గాలికొదిలేసిన ప్రభుత్వం

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాకా ఆ హామీలను గాలికొదిలేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.అనంతరం తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముసలయ్య, అరవింద్, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9: ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని మేజర్‌పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి స్థానికులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని దొంతికుంట, వడ్డెర బజార్, చింతల బజార్ కాలనీలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్మికులచే బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాంపురంలో తహసీల్దార్ పర్యటన

దుమ్ముగూడెం, ఆగస్టు 9: మండలంలోని సీతారాంపురం గ్రామంలో తహసీల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఏకలవ్య భవన పనులను ఆయన పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఇచ్చే కోడిగుడ్లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌ఐలు, సిబ్బంది ఉన్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోదీ

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 9 : దేశంలోని కార్పొరేట్లు, వ్యాపారులు, బడా పారిశ్రామిక వేత్తలకు ప్రధాని మోదీ ఊడిగం చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఎంజీరోడ్ గాంధీ విగ్రహం వద్ద ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

మైనార్టీ స్టేటస్ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోండి

రామవరం, ఆగస్టు 9 : నీట్ 2024 కౌన్సిలింగ్‌కు హాజరుకానున్న మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు 'మైనార్టీస్ స్టేటస్ సర్టిఫికెట్' కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుఫారంతోపాటు ఓసీ, బీసీ-సీ, బీసీ-ఈ, బీసీ-బీ కుల సర్టిఫికెట్, పదో తరగతి టీసీ, ఆధార్‌కార్డు లేదా రేషన్‌కార్డు, నీట్ ర్యాంకు కార్డు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

న్యాయవాద పరిరక్షణకు చట్టం తీసుకురావాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 9: న్యాయ వాద పరిరక్షణకు చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ అన్నారు. శుక్రవారం జనగామలో బార్ అసోసియేషన్ న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరిసిస్తూ శుక్రవారం బంద్‌కు పిలుపునిచ్చారు. పట్టణంలో న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించి కొత్తబస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాద దంపతులు ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళగా పోలీసులు మూకుమ్మడి దాడికి పాల్పడటాన్ని ఖండిస్తున్నామన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

సారపాక, ఆగస్టు 9: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగం గా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటా రు. అనంతరం గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌శర్మ, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, మండల పరిషత్, ఈజీఎస్ సిబ్బంది, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకపత్రాలు అందజేత

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 9 : సింగరేణి ప్రధాన కార్యాలయంలోని జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ చాంబర్‌లో ఆరుగురు అభ్యర్థులకు శుక్రవారం కారుణ్య నియామకపత్రాలు జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ అందించారు. మామిడి జ్యోతి, కిరణ్, శ్రీకాంత్, ఎన్. వేణుగోపాల్, రోహిత్, సాయికృష్ణ చందుకు నియామక ప్రతాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, రమణమూర్తి, వరప్రసాద్, శ్యాంకిరణ్, సింధుశ్రీ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎస్పీ

మణుగూరు టౌన్, ఆగస్టు 9: వివిధ సమస్యలపై వచ్చే ఫిర్యాదుదారులకు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం మణుగూరు స్టేషన్‌కు వచ్చిన ఆయన డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ సోమ సతీష్‌కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, రంజిత్‌లతో ప్రత్యేక సమావేశమై కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ మొత్తం కలియ తిరిగి పరిసరాలను, లాకప్ రూం రికార్డులను పరిశీలించారు. బ్లూకోల్ట్ సిబ్బందితో మాట్లాడి సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్టు

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 9: కోడి పందాలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రాజాపురం గ్రామ శివారున జామాయిల్ తోటలో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. దాడిలో ఐదుగురిని అదుపులోకి తీసుకుని, రూ.3వేలు, రెండు కోడి పుంజులు, మూడు సెల్‌ఫోన్లును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై చంద్రశేఖర్ ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ ఆశ కార్యకర్త మృతి

టేకులపల్లి, ఆగస్టు 9: అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆశ కార్యకర్త మృతి చెందిన ఘటన మండలంలోని దాస్‌తండాలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... దాస్ తండా గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త బానోత్ పార్వతి (45) వారం రోజుల క్రితం తలనొప్పితో ఆస్పత్రికి వెళ్లింది. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త కిషన్, ఒక కుమారుడు, పెండ్లయిన కుమార్తె ఉన్నారు.

ఆకతాయిల ఆట కట్టించిన పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 9 : పాఠశాలు, కళాశాలల వద్ద విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తున్న ఆకతాయిల ఆట కట్టించారు పోలీసులు. కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ ముప్పారపు కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ కరుణాకర్ శుక్రవారం సిబ్బందితో కలిసి మఫ్టీలో ద్విచక్రవాహనంపై కళాశాల, పాఠశాలలు విడిచిపెట్టే సమయంలో హెడ్డాఫీస్ ఏరియాలో గస్తీ నిర్వహించారు. ఈవిటీజింగ్‌కు పాల్పడుతున్న ఆరుగురిని పట్టుకొని స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు. మరోసారి ఈవిటీజింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుట్కాప్యాకెట్లు పట్టివేత

పాల్వంచ రూరల్, ఆగస్టు 9 : నాగారంకాలనీలోని ఓ కిరాణాషాపులో రూ.4,680 గుట్కాలను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. షాపు నిర్వాహకురాలు విలాసాగరపు రాధమ్మపై కేసు నమోదు చేశారు.

మోటర్‌సైకిల్ చోరీ

చంద్రుగొండ, ఆగస్టు 9: చంద్రుగొండలో హోటల్ ఎదురుగా ఉంచిన మోటర్‌సైకిల్ చోరీ అయిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... చంద్రుగొండ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చీదెళ్ల పవన్‌కుమార్‌కు చెందిన హోండా యూనికార్న్ మోటర్ సైకిల్‌ను గురువారం రాత్రి బస్టాండ్ సెంటర్‌లోని దాబా హోటల్ ఎదురుగా పెట్టి, హోటల్‌లోకి వెళ్లి పార్సిల్ తీసుకొని వచ్చి చూడగా మోటర్‌సైకిల్ కనపించలేదు. శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కోతుల బారినుంచి విద్యార్థులను కాపాడండి

అశ్వారావుపేట రూరల్/అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9: కోతుల బారి నుంచి విద్యార్థులను కాపాడాలని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు ఆసుపాక గ్రామస్తులు వినతి పత్రం అందచేశారు. గ్రామంలో పాఠశాలలోకి కోతులు వచ్చి విద్యార్థులను గాయపరుస్తున్నాయన్నారు. ఇళ్లలోకి చొరబడి వంట సామగ్రి, ఇతర వస్తువులును ధ్వంసం చేస్తూ, బయటకు తీసుకు వెళ్లుతున్నాయని పేర్కొన్నారు. కోతులను బయట ప్రాంతానికి తరలించాలని, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు పాయం దుర్గారావు, వెంకటేష్, రాజు, మొడియం వెంకటేష్ తెలిపారు.

ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9: షాపింగ్ మాల్స్, గృహాల్లో అనుకోకుండా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి సైదులు సూచించారు. శుక్రవారం ఆయన తన సిబ్బందితో పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలను పరిశీలించి అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో అత్యవసర నివారణ పరికరాలు అందుబాటులో ఉంచింది లేనిది ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎల్‌ఎఫ్ వెంకటరెడ్డి, డీవోపీ బాలరాజు, కృష్ణబాబు, వెంకట కృష్ణ పాల్గొన్నారు.

వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం చేపట్టాలి

చంద్రుగొండ,ఆగస్టు 9: వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం వెంటనే చేపట్టాలని మాజీ జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చంద్రుగొండలో విలేకరులతో మాట్లాడారు. వెంగళరావు సాగర్ అలుగు తెగిపోవడంతో ఎస్సీ, ఎస్టీ , బీసీ వర్గాలకు చెందిన ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జోక్యం చేసుకొని ప్రభుత్వంతో మాట్లాడి ,నిధులు మంజూరు చేయించాలన్నారు. సమావేశంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, సత్తి నాగేశ్వరరావు, గుగులోత్ ప్రవీణ్‌కుమార్, కుంచపు కన్నయ్య పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలపడాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 9: మహిళలు ఆర్థికంగా బలపడాలని ఇల్లెందు ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. శుక్రవారం సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఏరియాలోని 24 ఏరియా, జేకే కాలనీలో నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రావీణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు శిక్షణకే పరిమితం కాకుండా మార్కెట్‌లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్. మంగ్తా, కోఆర్డినేటర్ ఆఫీసర్ సాయి స్వరూప్, డీఎస్ శివకుమార్, నరేష్, విజయ పాల్గొన్నారు.

బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 9 : బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించాలని, జీవో నెంబర్ 33ను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్‌లో నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి జీఓ నెంబర్ 3 స్థానంలో వేరొక జీఓను తెచ్చి ఏజెన్సీ గిరిజనులకు 100శాతం ఉద్యోగాలు, ఉద్యోగోన్నతులు కల్పించాలని అన్నారు. బంజారాల సమస్యల పరిష్కారం కోసం వచ్చే సెప్టెంబర్ 9వ తేదీన 'చలో హైదరాబాద్' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సేవాలాల్ సేన రాష్ట్ర కో-కన్వీనర్ హుస్సేన్‌నాయక్, జిల్లా కో-కన్వీనర్ శివనాయక్, రాష్ట్ర, జిల్లా నాయకులు బాలకృష్ణ, రాములు, భూక్యా రుక్మిణి, సేవాలాల్, హరినాయక్ పాల్గొన్నారు.

ఎంవీటీసీ మేనేజర్‌గా లక్ష్మణ్

రామవరం, ఆగస్టు 9 : సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కొత్తగూడెం మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్(ఎంవీటీసీ) మేనేజర్‌గా జి.లక్ష్మణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మేనేజర్ ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో మణుగూరు నుంచి వచ్చిన జి.లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించగా కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కలవల చంద్రశేఖర్, భద్రమ్మ, అశోక్, దుర్గ, నారాయణ, రవీందర్ పాల్గొన్నారు.